ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రు.	పై.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతి	...		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి		1	00

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 49 సంచిక 85

ఆంధ్రపత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

		రు.	పై.
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు మాసముల చందా	...	7	00
నెల చందా (పోస్టుద్వారా)	...	2	50
విడిప్రతి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

మంగళవారం 26-6-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

గోదావరిఆనకట్ట తలుపులఎత్తు పెంచనుద్దేశించినపథక నిరస్తి

ఆనకట్ట నిలవదని అనుమానం: అసెంబ్లీలో మంత్రి వెల్లడి

కేంద్ర జలవిద్యుత్ సంఘంవారు పంపిన సూచనలపై రాష్ట్ర ప్రధాన ఇంజనీర్ పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూన్ 26:

ధవళేశ్వరంవద్ద గోదావరి ఆనకట్ట తలుపుల ఎత్తు మూడు అడుగులనుండి ఆరు అడుగులకు పెంచ నుద్దేశించిన పథకము అమలు జరుగకపోవచ్చుననే అనుమానాన్ని నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ ఆనెం చెంచుసుబ్బారెడ్డి నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వెల్లడించారు.

ఈ సందర్భమున కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు జవాబుచెపుతూ మంత్రి ఇలా అన్నారు: గోదావరి ఆనకట్ట తలుపుల ఎత్తు మూడునుండి ఆరడుగులకు పెంచాలని రాష్ట్రప్రభుత్వము ఒక పథకము తయారుచేసి కేంద్ర జలవిద్యుత్ సంఘం వారి పరిశీలనకు పంపారు. ఆ సంఘం వారు ఈ పథకముగూర్చి ఇచ్చిన సలహా ప్రస్తుతము రాష్ట్ర ప్రధానఇంజనీరు పరిశీలనలో వున్నది. ఆయన పరిశీలనానంతరము అవసరమైన మిగతాచర్యలు తీసుకుంటాము."

శ్రీ విశ్వేశ్వరరావు: ఇది చాలా కాలముగా జాప్యము జరుగుతోంది. దీనికి కేంద్రప్రభుత్వమువారి మంజూరు ఎప్పుడు వస్తుంది? ఈ పథకము ఎప్పుడు అమలు జరుగుతుంది?

శ్రీ ఎ. స. సుబ్బారెడ్డి: అసలు మంజూరు రానేరాదేమో?

శ్రీ విశ్వేశ్వరరావు: ఎందుకవండీ? కారణాలు చెపుతారా?

మంత్రి: ఇప్పుడున్న ఆయకట్టుకు నీరుసరిఫరా చేయగలిగితే, బలము ప్రస్తుతమున్న మూడు అడుగుల ఎత్తు తలుపులగల ఆనకట్టకు వున్నదా అనే విషయముపైన కేంద్ర జలవిద్యుత్ సంఘంవారు అనుమానాలు వెల్లడించారు. తలుపుల ఎత్తు పెంచితే ఎక్కువ నీరు లభించేమాట నిజమే. కాని ప్రస్తుతమువున్న ఆనకట్ట దీనిని తట్టుకొనగలదా అనే విషయమై అనుమానము వున్నది, గనుక ఈ పథకము అమలు కూడా అనుమానములోనే పడింది.

శ్రీ కె. గోవిందరావు (కమ్యూ): పేషిషమరొక ప్రశ్నకు జవాబు చెపుతూ, మంత్రి విశాఖపట్నం జిల్లాలో తాండవనదిపై ప్రాజక్టు నిర్మాణ కార్యక్రమం అపుచేయడం జరిగిందనీ, కేంద్రప్రణాళికా సంఘం ఆమోదము లభించిన పిమ్మట ఈ ప్రాజక్టు పని పునః ప్రారంభిస్తామనీ చెప్పారు.

శ్రీ కె. గోవిందరావు: ఈ ప్రాజక్టు నిర్మాణము ప్రారంభించి దాదాపు రు 9 లక్షలు ఖర్చుపెట్టిన పిమ్మట పని అపు చేయడము ఎంతవరకు సమంజసం?

మంత్రి: ప్రాథమిక పరిశీలన అనంతరము ప్రభుత్వము యీ ప్రాజెక్టు పనిని ప్రారంభించింది. ఈ పథకము ఇంకా కేంద్రజలవిద్యుత్ సంఘం పరిశీలనలో వున్నందున, ఆ పరిశీలన పూర్తిఅయి, మంజూరు అయ్యేవరకు ప్రాజక్టుపని అపు చేయాలని ప్రణాళికా సంఘం సూచించింది.

శ్రీ టి. విశ్వనాథము, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, యం. పిచ్చయ్యగార్లు అనుబంధ ప్రశ్నలకు జవాబు చెపుతూ మధ్యరకము ప్రాజక్టుకూడా ప్రణాళికా సంఘం ఆమోదించవలసివుందని మంత్రి చెపారు.

న్యూఢిల్లీ, జూన్ 26: ఇచటి చాందనీ చౌక్‌లో ప్రేలుడు జరిగినసందర్భంలో ఢిల్లీ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. వారిని ప్రత్యేక ప్రేలుడు నిరోధక దళానికి అప్పగించారు. ఈ ప్రేలుడులో ఎవరూ గాయపడలేదు.

"నా ఉపన్యాసం ఇంత దీర్ఘంగా వుందంటే మరి-ఈ హాల్లో ఎక్కడా గడియారం అన్నది లేదాయిరి-ఆఁ-హెహెహెహె-"

"వెనకాల గోడకి కాలెండరుందిగా."

పోర్చుగీస్ వలసలలో భారతీయుల ఆస్తులు జప్తు

నివాసఅనుమతిపత్రాలు రద్దు: సాలజార్ ప్రభుత్వ ఉత్తర్వు

లిస్బన్, జూన్ 26:

పోర్చుగీస్ విదేశీవలసల్లోని భారతీయులకు మంజూరు చేయబడిన నివాసానుమతి పత్రాలను పోర్చుగీస్ ప్రభుత్వం నేడు రద్దుచేసింది. దీనికి సంబంధించిన ఒక డిక్రీని (ఉత్తర్వు) అధికార పూర్వకమైన గెజెట్‌లో ప్రభుత్వం నేడిక్కడ ప్రకటించింది.

ఈ ఉత్తర్వుప్రకారం పోర్చుగీస్ ప్రాంతంలో జన్మించిన భారతీయుల పిల్లలెవరికీ పోర్చుగీస్ జాతీయత లభించదని యీ గెజెట్ పేర్కొన్నది.

పోర్చుగీస్ విదేశీ వలసల్లోని భారతీయులయొక్క గానీ, భారత సంఘాల యొక్క గానీ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోటానికి గూడా యీ ఉత్తర్వు అధికారం యిస్తుంది.

భారతీయుల ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకోటానికి పోర్చుగీస్ వలసల్లోని భారత పౌరులకు సంబంధించిన సమస్త విషయాలను వ్యవహరించటానికి ఆయా వలసల్లోని ప్రతి గవర్నరు ఒక్కొక్క సంఘాన్ని నియమిస్తారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఆస్తులతాలూకు యజమానికి, ఎంత మొత్తాన్ని అనుమతించేదీ ఆయా పోర్చుగీసు వలసల్లోని విదేశీ వ్యాపకవిభాగం నిర్ణయిస్తుంది. అయితే యిట్లా జప్తు చేయబడిన ఆస్తుల్లోని ఎంత విస్తృతిని బదిలీచేయటానికి అనుమతించేదీ మాత్రం ఉత్తర్వులో సూచించలేదు.

జులై 5 న రాష్ట్రపతి రాక

మూడువారాలు హైదరాబాద్‌లో మకాం

హైదరాబాద్, జూన్ 26:— రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జులై 5 న హైదరాబాద్ వచ్చి మూడు వారాలు రాష్ట్రపతి నిలయములో బస చేస్తారని తెలుసున్నది. అక్కడ వున్నప్పుడు రాష్ట్రపతి త్రిపురాలం, తిరుపతి గూడా దర్శిస్తారు.

భాసన పరిషత్తు సభ్యుల ఎన్నిక

హైదరాబాదు, జూన్ 25: క్రియుతులు పళ్ళంరాజు, గొట్టిపాటి బ్రహ్మయ్యగారలు నేడు రాష్ట్ర శాసనపరిషత్‌కు ఎన్నుకోబడ్డారు.

10 ఎన్నుకోవల్సిన స్థానాలకు 13 గురు అభ్యర్థులు పోటీచేశారు. కాంగ్రెసు 6 స్థానాలకు, కమ్యూనిస్టులు రెండు, స్వతంత్రా ఒకటి, స్వతంత్రులు 4 పోటీచేశారు. స్వతంత్రపార్టీ అభ్యర్థి యిద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఓడిపోయారు.

ఈ దిగువవారు ఎన్నికయ్యారు: క్రియుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య (ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు), పళ్ళంరాజు (రాష్ట్ర ఆటవిక మత్స్యశాఖా మంత్రి), అబూయూసుఫ్, ఎం. బి. గౌతమ్, కె. వెంకటరెడ్డి, రెండి కూర్మన్న (కాంగ్రెస్). క్రియుతులు డి. గోవిందరాజులు, నీలం రామచంద్రయ్య (కమ్యూనిస్టులు). క్రియుతులు మూల కొండారెడ్డి, జి. వి. సుధాకరరావు (యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ బలపర్చిన స్వతంత్రులు).

ఢిల్లీకి కాంగ్రెసు అధ్యక్షుని ప్రయాణం

హైదరాబాద్, జూన్ 26: అఖిల భారతకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్ సంజీవయ్య నేడు హైదరాబాదు విమానములో ఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు. ఢిల్లీలో వారు కేంద్ర విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలు ఇవ్వబడింది.

భారతదేశం పట్ల చైనా పాకిస్తాన్‌ల దురాక్రమణధోరణికి నిరసనగా ఢిల్లీలో పార్లమెంటు భవనం ముందు జనసంఘం సభ్యులు, వారి సానుభూతిపరులు ఈ మధ్య పెద్ద ప్రదర్శనం జరిపారు. భారత ప్రభుత్వం దృఢ వైఖరి అవలంబించాలని ప్రత్యేక విజ్ఞప్తి ద్వారా అభ్యర్థించారు.

కాశ్మీర్ ప్రజకు స్వయంనిర్ణయాధికారం సాధించేవరకు పాక్ విశ్రమించదట!

విదేశాంగమంత్రి పగల్బం: సంయుక్త అరబ్ రిపబ్లిక్ వైఖరిపై నిశితవిమర్శ

రావల్పిండి, జూన్ 26:

ప్రపంచ మంతటా గుర్తించబడిన, ఆమోదించబడిన స్వయంనిర్ణయాధికారం హక్కును జమ్మూ, కాశ్మీర్ ప్రజలకు సాధించడానికి "ఉద్యమం" కొనసాగించడానికే పాకిస్తాన్ ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదని విదేశాంగమంత్రి శ్రీ మహమ్మద్ అలీ నిన్న జాతీయసభలో వక్కాణించారు.

భద్రతామండలిలో ఐర్లెండు ప్రతిపాదించిన తీర్మానంపై సోవియెట్ రష్యా "వీటో" ప్రయోగించినందువల్ల ఏర్పడిన పరిస్థితిపై విదేశాంగమంత్రి ఒక ప్రకటనచేస్తూ కాశ్మీర్ వివాదం పరిష్కారం కాక కొనసాగుతూవున్నందువల్ల పాకిస్తాన్-భారతల మధ్య విద్వేషం పెరగడమేకాక పరిస్థితి జాతాటికీ ప్రమాదభరిత మౌతున్నదని, ఏ క్షణంలోనైనా భస్మమని మంటలు రేగవచ్చునని, ఇందువల్ల ఈ మండలంలోనే కాక మొత్తం ప్రపంచంలో శాంతికి ముప్పు వాటిల్లినదని చెప్పారు.

శ్రీ మహమ్మద్ అలీ కాశ్మీర్ వివాదం విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వం తదుపరిచర్య వెల్లడిస్తానేమోనని చాలామంది ఆశ్చర్యం ఎదురుచూచారు, కాని ఆయన ఆదేమీ చెప్పలేదు.

"కృషి కొనసాగుతుంది" అని అన్నారేకాని ఆది ఐక్యరాజ్యసమితిలోనో, లేక ఆవలో ఆయన వెల్లడించలేదు.

సమితిలోనే అందోళన కొనసాగించడానికి పాకిస్తాన్ ప్రయత్నించగలదని అనుకొంటున్నారు. ఎందుచేతనంటే అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ లోగడ కొన్ని పర్యాయాలు భద్రతామండలిలో పని కొరవేరకపోతే సమితి సర్వ ప్రతినిధిసభకు పోతామని చెప్పివున్నారు.

శనివారంనాడు ముక్రీలో జరిగిన పాకిస్తాన్ మంత్రివర్గ అత్యవసర సమావేశంలో శ్రీ మహమ్మద్ అలీ పై ప్రకటన చేసేందుకు అధికారమిచ్చారు.

రష్యా "వీటో" వినియోగం గురించి, సంయుక్త అరబ్ రిపబ్లిక్ తాటస్థ్యం వహించడం గురించి మాత్రమే శ్రీ మహమ్మద్ అలీ తన ప్రకటనలో ప్రస్తావించారు.

కైరో వైఖరిపై కలవరం

ఐర్లండు తీర్మానాన్ని బలపరచనందుకు "గొప్ప మన్నింరాజ్యమైన" సంయుక్త అరబ్‌రిపబ్లిక్‌ను శ్రీ మహమ్మద్ అలీ నిశితంగా విమర్శించారు. భారత్ దురాక్రమణపంథాను అనుసరించిందని, దుష్ట వలసరాజ్యపు యెత్తులు వేస్తున్నదని అక్కసు వెళ్ళగక్కారు.

భారత్-రష్యా అనుబంధం తటస్థ రాజ్యాలు కాశ్మీర్ వంటి ముఖ్యసమస్యపై పాకిస్తానును బలపరచకుండా నిలిపివేస్తున్నవన్నారు.

భారత్ తన వాగ్దానాలను, ప్రతిజ్ఞలను మంటగలపటమేకాక రెండు రాష్ట్రాలలో వ్యవహరించిందన్నారు. చిరకాలంగా ప్రబోధిస్తూ వచ్చిన సూత్రాలనే విస్మరించి దురాక్రమణకు ఒడిగట్టి దుష్ట వలసరాజ్యంగా వ్యవహరించిందని అన్నారు.

ఇంకా యిలా వాక్రుచ్చారు:

"రష్యా చర్యను స్వాతంత్ర్యప్రియ రాజ్యాలన్నీ నిరసిస్తవి. కాశ్మీరీలు కోరిన స్వయంనిర్ణయాధికారంహక్కును నైతిన్యవంతమైన ఆనియం, ఆఫ్రికాలు బలపరుస్తున్నవి.

"పాకిస్తాన్ తన ఘట్టుకవంచి అరబ్ ప్రజాస్వామ్యతన్ని బలపరచనూ అరబ్ ప్రపంచం మధ్యలో ఇజ్రేల్ నిర్మాణాన్ని ప్రతిఘటించడంలో ఘనతిలో నాయకత్వం వహిస్తున్నప్పటికీ, సంయుక్త అరబ్‌రిపబ్లిక్‌తో యుద్ధపరిస్థితిలోవున్న ఇజ్రేల్‌తో భారత్ సన్నిహితసంబంధాలు పెట్టుకొనివున్నప్పటికీ అరబ్‌రిపబ్లిక్ కాశ్మీర్ వివాదం విషయంలో తాటస్థ్యం వహించడం అర్థాన్యాయకరం.

"కాశ్మీర్ చుట్టుపట్ల పరిస్థితి ప్రమాదకరమౌతున్నది.

పైసూరు మంత్రివర్గంలో మాజీ ముఖ్యమంత్రికి స్థానం

అధిష్ఠానవర్గంసలహా పైనిజలింగప్పనిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

బెంగుళూరు, జూన్ 26: మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జట్టికి మంత్రిత్వం ఇవ్వటానికి ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

శాసనసభా కాంగ్రెస్ పక్షం కలిసికట్టుగా ఏకతాటిపై నడవటానికిమంత్రివర్గంలో విభిన్నవర్గాలవారికి స్థానం వుండటం అవసరమనీ, కొబట్టి శ్రీ జట్టి మంత్రిగా తీసుకోవాలనీ అధిష్ఠానవర్గం అభిప్రాయపడింది. వారి అభిలాషను పాటించేందుకు శ్రీ నిజలింగప్ప నిర్ణయించుకొన్నారు. జట్టివర్గానికి చెందిన శ్రీ జి. నారాయణగౌడ (కోలారు) కు కూడా మంత్రిత్వం ఇస్తారట. ఈ విషయాలన్నీ అధిష్ఠానవర్గంతో మాట్లాడటానికి శ్రీ నిజలింగప్ప ఢిల్లీ వెళుతున్నారు.

మంత్రివర్గంలో 14 మంది మంత్రులూ, 10 మంది ఉపమంత్రులూ ఉండాలని ఇదివరకే నిర్ణయం అయింది. ఇంతవరకూ 10 మంది మంత్రులూ, ఇద్దరే ఉపమంత్రులూ ఏర్పడ్డారు. మిగతా నియామకాల పందర్భంలో చేర్చబడితా రాత్రే నిశ్చయం చేశారు. క్రొత్తగా చేర్చబోయే మంత్రులలో మిగతా ఇద్దరూ ముఖ్యమంత్రి అనువరవరగానికి చెందినవారనని తెలిసింది. శ్రీ నిజలింగప్ప గురువారంనాడు ఢిల్లీనుంచి వచ్చిన తర్వాత ఈ చేర్పులన్నీ ప్రకటిస్తారని అనుకొంటున్నారు.

కాకి చేసిన గల్లంతు: విద్యుచ్ఛక్తి బంద్!

బెంగుళూరు, జూన్ 25: కాకి చేసిన గల్లంతు మూలంగా నేడు బెంగుళూరులో 6 గంటలకుపైగా విద్యుచ్ఛక్తి సరఫరా నిలిచిపోవటంతో పరిశ్రమల కిబ్బంది ఏర్పడింది.

కాకి విద్యుచ్ఛక్తి తీగమీద ఒక రాగితీగను పడవేసినందున బెంగుళూరు శివార్లలోని రాజాజీనగర్ వద్దకల కొత్త రిసీవింగ్ స్టేషన్‌లో ఒకఇన్సులేటర్ కాలిపోయింది. వెంటనే విద్యుత్ ప్రవాహం ఆగిపోయింది.

పాయంత్రానికి తిరిగి యథావిధిగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడింది.

శిస్తు పెంచినా రైతుకు భారం ఉండబోదట

శాసనసభలో బిల్లును ప్రతిపాదిస్తూ రెవెన్యూమంత్రి రామచంద్రారెడ్డి వాదం

అదనపు శిస్తు విధించేవిధానం వివరణ

హైదరాబాదు, జూన్ 25: రాష్ట్రంలోని వివిధ తిరగతులకు చెందిన భూములపై అదనపుశిస్తునువిధిస్తూ శాసనసభలో రెవెన్యూమంత్రి శ్రీ నాకిల రామచంద్రారెడ్డి నేడొక బిల్లును ప్రవేశపెట్టారు.

ఈ బిల్లులో ఉద్దేశించిన అంశాలు:

మెట్టభూముల విషయంలో ఈ అదనపుశిస్తు ప్రామాణిక శిస్తుతో గాని భూమిశిస్తు మదింపుతోగాని కలిపితే ఎకరానికి ఒకరూపాయి కన్న తక్కువ వుండకూడదు.

ప్రభుత్వ నీటివనరులనుంచి ఒక సంవత్సరంలో 8 నెలలపాటు నీటిసరఫరాను పొందుతున్న మాగాణి భూములపై అదనపు శిస్తు, ప్రామాణికశిస్తుతో కలిపి ఎకరానికి రు. 20 లకు తగ్గకూడదు. గు. 28 లకు మించకూడదు. ప్రభుత్వ నీటి వనరులనుంచి నీటిని పొందుతూ, సంవత్సరానికి రెండుపంటలు పండే మాగాణి భూములపై అదనపు శిస్తు, ప్రామాణికశిస్తుతో కలిపి ఎకరానికి రు 30 లకు తగ్గకూడదు. రు. 42 లకు మించకూడదు. ఏడాదికి ఒక్కపంట మాత్రం పండే ఇతర మెట్టభూముల కయితే కనిష్ట శిస్తు రు. 9 లు, గరిష్ట శిస్తు రు. 15 లు పెంచారు. ఏడాదికి రెండుపంటలు పండే మెట్టభూములకు కనిష్ట శిస్తు రు 13-50 న. పైసలు, గరిష్ట శిస్తు రు. 22 50 న. పైసలు పెంచారు.

శ్రీ రామచంద్రారెడ్డి బిల్లును ప్రవేశపెడుతూ ఇప్పుడు అమలులోవున్న శిస్తు రేట్లకు, ప్రభుత్వ నీటిసరఫరా ఫలితంగా పెరిగిన భూమి విలువకు, పంటల ధరలకు నిమాత్రం సంబంధంలేదని వెల్లడించారు.

వాణిజ్య పంటల ప్రత్యేక శిస్తును రద్దుచేయాలని, భూమి శిస్తును అంచెల వారీగా తేయాలని బిల్లులో సూచించినందువల్ల, రైతులకు ఈ అదనపు శిస్తు భారం చాలా తక్కువ తగిలి పోతుందని మంత్రి వెల్లడించారు.

1957 నుంచి ఇతర రాష్ట్రాలలో శిస్తు రేట్లు పెంచారని, ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు పెంచియుండలేదని, తృతీయ ప్రణాళికా కార్యక్రమాలను అమలు చేయడానికి, వ్యవసాయదారులకు తగిన రీత్యా ఎన్నో సౌకర్యాలు కలిగించడానికి ప్రభుత్వానికి ఎంతో సొమ్ము అవసరమైనందున ఇప్పుడు శిస్తు రేట్లను పెంచడం అనివార్యమైందని మంత్రి వివరించారు.

చిన్న కమతాలకు ఈ శిస్తు రేట్లు వర్తించకుండా చేస్తే వచ్చే ఆదాయం చాలా స్వల్పమవుతుందని, అంతేగాక శిస్తునుంచి తప్పించుకోవడం కోసం భూములన్నిటినీ చిన్నకమతాలుగా చేయబూనుకుంటారని చెప్పారు.

పేదరైతులకు భరించలేని భారం

బిల్లుపై ప్రతిపక్ష వాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య చర్చను ప్రారంభిస్తూ ఇంతకంటె నిరంకుశమైన విధానం ప్రభుత్వానికి తోచలేదేమోనని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయంవల్ల రైతులపై మోయలేని భారం పడుతుందని ముఖ్యంగా పేదరైతులకిది భరించరానిదని, ఇప్పటికే పన్నుల భారంతో క్రుంగిపోతున్న వారికి శిస్తు గొడ్డలి పెట్టుకంటేదని తెలియజేశారు. చిన్నకమతం-దాన్లకు ఈశిస్తు వర్తింపచేయకుండా చూడాలని శ్రీ సుందరయ్య సూచించారు.

వ్యవసాయోత్పత్తి విలువ పెరిగిన మాట వాస్తవమేనని, పాసుబడి ఖర్చు కూడా అందులో పాటుగా ఎడ్లో రేట్లు పెరిగిందని శ్రీ సుందరయ్య వెల్లడించారు.

భూమినుంచి స్వల్పాదాయాన్ని పొందుతున్న వారికి ఈ శిస్తు వర్తించకూడదని, అవసరాల నమరించి కనీసాదాయాన్ని పొందేవిధంగా వారికి అవకాశాలు కల్పించాలని సూచించారు.

రైతులపై ఈ అదనపు భారాన్ని విధించకుండా, ఆదాయానికి ప్రభుత్వం ఇతరత్రా కొన్నిమార్గాలను అవలంబించవచ్చునని, పట్టణాలలో మేడలు నిర్మించి వేలకు వేలు అర్జించే ఆసాములున్నారని, పట్టణాదాయాలపై అంచెల వారీగా పన్నులను వేయవచ్చునని శ్రీ సుందరయ్య సూచించారు.

నూడావి ప్రణాళిక అమలు చేయడానికి ఆదాయమిచ్చే ఈ క్రిందిమార్గాలను శ్రీ సుందరయ్య సూచించారు. పన్నులన్నీ అంచెలవారీగా విధించేటట్లు వుండాలి. మాజీరాజాలకు మహారాజాలకు ఇప్పుడిస్తున్న భరణాలను బాండులరూపంలో ఇవ్వాలి. మద్యనిషేధం విఫలమైనందువల్ల దానిని వెంటనే రద్దుచేయాలి.

'ప్రణాళిక అమలుకు పన్నులు అనివార్యం'

శ్రీ జె. వెంకటరావు (కాం) బిల్లును సమర్థిస్తూ ప్రణాళికలు విజయవంతమవడానికి పన్నులు విధించక తప్పదని ఇంతకంటె మరొకమార్గంలేదని అన్నారు. సమాజంలో ఇతరవర్గాలపై కూడా పన్నులు వేయాలని సూచించారు.

అట్లాంటిక్ కూటమిద్వారా యుద్ధం నివారణకు చర్యలు

బ్రిటిష్ మంత్రులతో అమెరికా విదేశాంగ మంత్రి మంతనాలు: ఇతర సమస్యపై కూడా చర్చ

లండన్, జూన్ 26: యుద్ధనివారణకు ఉత్తర అట్లాంటిక్ కూటమి అధ్వర్యంలో బహువిధాలుగా చర్యలు తీసుకోవటాన్ని గురించి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ బ్రిటిష్ నాయకులతో చర్చలు జరిపివట్లు అమెరికన్ ప్రతినిధి ఒకరు నేడు తెలియచేశారు.

శ్రీ రస్క్, లండన్‌లో ప్రధాన మంత్రి మాక్మిలన్, విదేశాంగ మంత్రి లార్డ్‌హోమ్ ప్రభృతులను కలుసుకొని 24 గంటలసేపు చర్చలు జరిపిఉన్నారు.

ఉత్తర అట్లాంటిక్ దేశాల అధ్వర్యంలో యుద్ధనివారణకు తోడ్పడగల అణ్వస్త్రసంపత్తి పంపిణీతో పాటు, బెర్లిన్ లావోస్, ఉమ్మడి విపణి, నిరాయుధీకరణ మొదలైన అంశాలనుగురించి అమెరికా విదేశాంగ మంత్రి బ్రిటిష్ నాయకులతో చర్చలు జరిపినట్లు అమెరికన్ ప్రతినిధి చెప్పారు.

చెప్పారని ఆయుధాలను గురించి జరుగుతున్న పోటాపోటీలను నివారించటానికి ఏదో ఒక చర్యతీసుకోవాలని ఉభయులు అంగీకరించారనీ బ్రిటిష్ ప్రతినిధి చెప్పారు.

'ఇతర సమస్యపై కూడా చర్చ'

లండన్, జూన్ 26: యుద్ధనివారణకు ఉత్తర అట్లాంటిక్ కూటమి అధ్వర్యంలో బహువిధాలుగా చర్యలు తీసుకోవటాన్ని గురించి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ బ్రిటిష్ నాయకులతో చర్చలు జరిపినట్లు అమెరికన్ ప్రతినిధి ఒకరు నేడు తెలియచేశారు.

శ్రీ రస్క్, లండన్‌లో ప్రధాన మంత్రి మాక్మిలన్, విదేశాంగ మంత్రి లార్డ్‌హోమ్ ప్రభృతులను కలుసుకొని 24 గంటలసేపు చర్చలు జరిపిఉన్నారు.

ఉత్తర అట్లాంటిక్ దేశాల అధ్వర్యంలో యుద్ధనివారణకు తోడ్పడగల అణ్వస్త్రసంపత్తి పంపిణీతో పాటు, బెర్లిన్ లావోస్, ఉమ్మడి విపణి, నిరాయుధీకరణ మొదలైన అంశాలనుగురించి అమెరికా విదేశాంగ మంత్రి బ్రిటిష్ నాయకులతో చర్చలు జరిపినట్లు అమెరికన్ ప్రతినిధి ఒకరు నేడు తెలియచేశారు.

ENGINEERING DEGREES & DIPLOMAS

ఇంజనీరింగులో ఈ క్రింది కోర్సులను చదువుకొనువారు ఈ పథకాన్ని అనుసరించవలెను

1. ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా) పరీక్ష (బి. ఇ. కి సమానము)
2. ఓవర్సీర్ కోర్సు: (మద్రాసు ప్రభుత్వ పరీక్ష)
3. ఆటోమొబైల్ ఇంజనీరింగ్: (మద్రాసు, లండన్ పరీక్షలు)

షరా: పైన్న తేళ్ళ లేఖల పట్టభద్రులకు, I సం॥ డిప్లోమా అభ్యర్థులకు, పి యు సి పరీక్ష ఎస్.ఎస్.ఎల్.సి అభ్యర్థులకు (ఎస్.ఎస్.ఎల్.సి లో కొద్ది మార్కులతో తప్పినవారికి కూడ) తగువిధముగా బోధించుకోర్సులు మావద్ద గలవు.

ఈ కాలేజి 1949 లో స్థాపింపబడినది. ఇండియాలో ఇట్టి సంస్థలలోకెల్ల యిదియే పెద్దది. ఈ కాలేజియొక్క కార్యక్రమములను మంత్రులు, చీఫ్ ఇంజనీర్లు పొగడియున్నారు.

హాస్టలుగలదు. ఉద్యోగంకాయం, ప్రాస్పెక్టస్, పుస్తకాన్ని పంపుటకు రు. 1 ఎం. ఒ. పంపుచూ, Principal, MADRAS COLLEGE OF ENGINEERING, 97 Swaminaicken St, Madras. 2. అడ్రాయండి C.G. బిందుమాధవరావు బి ఎస్ సి, బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా) ప్రిన్సిపాల్

కాలేజి 25—6—62 న ప్రారంభమైనది.

అడ్రసు మార్పు

తేది 27-6-62 మొదలు

కే. ఆర్. & కంపెనీ,

నెం. 16, స్టింగర్ వీధి, (లోన్‌స్కాయర్)

మొదటి అంతస్తునుండి పనిచేయును.

టెలిఫోన్ నెంబర్లు : 23526 & 23019.

తిరుమల-తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేత మూసి కవరులలో సీలుచేయబడిన టెండర్లు తేది 31—7—62 మధ్యాహ్నం 4 గంటలలోగా చేరునట్లు కోరబడుచున్నవి. కూడిన వివరములు దేవస్థానముల సివిల్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతివారి వద్దనుండి పొందవచ్చును.

క్రమ నెం.	పనిపేరు	ముఖ్యం పరికరాలు పరి మాణం	ఎర్నెస్టు డిపాజిట్టు	అదనపు డిపాజిట్టు	టెండరు ఫారం ఖరీదు	పనిపూర్తి చేయవలసిన కాలము
		సంఖ్య	రు.	రు.	రు.	
1.	శుద్ధంచేయు నీటితొట్టె పటికారము చలు ఉపకరణము, శిరిపోసు లేటు, లేబు లేటరీలో, కొండ గ్రామపు పిల్లకొరకు పాంటు	2	8000/-	8000/-	5/-	6 నెలలు
2.	తక్కువ ఎత్తుగల, పర్వతపు రిజర్వాయరు కట్టలు	1	2000/-	2000/-	4/-	6 నెలలు
3.	కమిటీ హాలు కట్టడం	1	100/-	100/-	2/-	3 నెలలు
4.	పంపహౌసు కట్టడం	1	400/-	400/-	3/-	4 నెలలు
5.	నీటిపనుల పథకములకు సైపనులు కంటె పేయుట	యు చేరి	200/-	200/-	3/-	3 నెలలు

తిరుపతి. ||

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

క్రీడారంగం

వింబుల్డన్ టెన్నిస్ పోటీలు: లేవర్, స్మిత్‌ల అవకాశాలు

ఫైనల్‌కు వచ్చేందుకు కృషిచేయ కృతనిశ్చయం

వింబుల్డన్, జూన్ 26 :

ప్రపంచం లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు నేడిక్కడ మరి కొలదినేపటిలో ప్రారంభం కానున్నవి.

లోగడ రెండుపర్యాయాలు సెమిఫైనల్సువరకువచ్చిన భారత మేటి ఆటగాడు ఆర్. కృష్ణన్ ఈసారి ఏమైనాసరే ఫైనల్ చేరుకునేందుకు సమస్థం ఒడ్డెదనని ప్రకటించినా, ఆస్ట్రేలియనులు శ్రీ ఆర్. లేవర్, శ్రీ ఆర్ ఎమర్సన్‌లలో ఒకరు పురుషుల ఛాంపియన్‌షిప్ చేబట్టడం తథ్యమని ఇక్కడ నిన్నకూడా అనుకొన్నారు.

భారత్‌లో జరిగిన పోటీలలో శ్రీ కృష్ణన్ పెద్దు పర్యాయాలు శ్రీ ఎమర్సన్‌ను ఓడించిన విషయం "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

పురుషుల పోటీల ఫలితాలు దుంది అందరికీ తెలిసినదికాబట్టి స్త్రీల పోటీలకే ఎక్కువ ఆసక్తిగా ఈ సంవత్సరం వుండనుల దనుకొంటున్నారు.

ప్రపంచమేటి ఆటగాళ్ళు తమకున్న ప్రాభవాలను పూర్తిగా ప్రదర్శిస్తే, సందర్శకులను అలరించకుండా వుండలేరని వీరాభిమానులు నమ్మకంగా వున్నారు.

కిందటి రోజు జరిగిన పోటీలలో

శ్రీ రాయ్ ఎమర్సన్ (ఆస్ట్రేలియా) × రామనాథన్ కృష్ణన్ (భారత్).

బాబ్ హెవిట్ (ఆస్ట్రేలియా) × రాయ్ ఎమర్సన్ (ఆస్ట్రేలియా.)

పన్నెగా, పోటీగా, ఎదురాడుతూ యింకా ఆ బ్యాయిలా కన్పించే లేవర్ టెన్నిస్ ఆట అన్నివాళ్ళలోనూ ఉద్దండుడనదగినదే కాక సంవత్సరం కూడా అయిన వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ గెలుచుకోవచ్చునని తలంచుచున్నారు.

ప్రపంచమేటి ఆటగాళ్ళు తమకున్న నిరోధిత స్థిరాంతరి (ఇటలీ.)

"ధర్" మిరాల్డ్ (అమెరికా) × రామనాథన్ కృష్ణన్ (భారత్).

బాబ్ హెవిట్ (ఆస్ట్రేలియా) × రాయ్ ఎమర్సన్ (ఆస్ట్రేలియా.)

పన్నెగా, పోటీగా, ఎదురాడుతూ యింకా ఆ బ్యాయిలా కన్పించే లేవర్ టెన్నిస్ ఆట అన్నివాళ్ళలోనూ ఉద్దండుడనదగినదే కాక సంవత్సరం కూడా అయిన వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ గెలుచుకోవచ్చునని తలంచుచున్నారు.

టెన్నిస్ ఆటలో వ్యూహం, తంత్రం ప్రయోగించే పూడగర కుమారి స్మిత్ (ఆస్ట్రేలియా) స్త్రీల ఛాంపియన్‌షిప్ చేబట్టవచ్చు.

పరిస్థితులు వీటిని సాధించివస్తాయి తే 1962లో ప్రపంచంలోకెల్లా బాలురు మేటి టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లు—ఆస్ట్రేలియన్, ఫ్రెంచి, వింబుల్డన్, అమెరికన్ ఛాంపియన్‌షిప్‌లు—చేబట్టగలుగుతారు. పరిస్థితులు కాకపోవడానికి అవ్వడానికి ప్రయత్నించడమే పడినవి.

88 సంవత్సరాల వయస్కుల భారతి జోన్‌కిక్ ఆటగాడు శ్రీ నరేష్‌కుమార్ ఆర్. లేవర్ (విగతి ఛాంపియన్) ల సెంటర్ కోర్టు పోటీలో నేడు వింబుల్డన్ ఛాంపియన్‌షిప్స్ ప్రారంభించి కొలుగుపడ్డవి. ఈయన 1949 నుంచి ప్రతిసంవత్సరం వింబుల్డన్ పోటీలలో పాల్గొంటున్నారు. అయితే ఈ సంవత్సరంలో ఈయనకు సంబంధించినంతవరకు ఒక ప్రత్యేక ఉత్సాహం వుంది. ఈ సంవత్సరం వివాహం చేసుకొన్న శ్రీ నరేష్‌కుమార్ యిప్పుడు చక్కగా వచ్చినందుకు విజయాన్ని పొందగలరని కొందరు రాయిస్తుంటారు. మూడవలవివున్నది ఆర్. కృష్ణన్‌కు కాలిఫోర్నియాలో కాని "పాలవరిక్షు" గ్రామపరంగా లేదు ఆ రాండులో ఆ "పద్మశ్రీ" బహుమతి పేంగ్‌టరీలో (బ్రిటిష్ ఆటగాడు) పోటీ చెయ్యకలవీవస్తుంది అందులో మిగిలే, క్వార్టర్ ఫైనలులో నిరుటి రన్నరీ ఆర్, అమెరికన్ అయిన శ్రీ మెక్‌కిన్లీతో పోటీ చెయ్యకలవివుంటుంది.

"నన్ను కాలు బలీడెడి ఆటగానిగా నిరయించడం నిజంగా నా అదృష్టం. మునుపటికంటె యిప్పుడు టెన్నిస్ బాగా ఆడుతున్నాను. వింబుల్డన్‌లో తుదిపట్టం విరూపించదలుచుకున్నాను కూడా. ఏమైనాసరే ఫైనలులో ఆడుతున్నట్టు ఆశాభావిలు పాటుపడుతూనే అని శ్రీ కృష్ణన్ చెప్పారు.

శ్రీ కృష్ణన్ మొదటి రౌండ్‌లో బెల్జియన్ ఆటగాడు శ్రీ బి. డోబ్బార్స్‌తో పోటీచేస్తారు.

శ్రీ ప్రేమ్‌జిత్ లాల్ ఫిన్లాండ్ ఆటగాడు శ్రీ ఆర్. టి. పెకాన్‌తో మొదటి పోటీచేస్తారు.

శ్రీ జాయ్‌దీప్ ముఖర్జీ ఎవ్వరితో పోటీచేయవలసివస్తుందీ మరికొలది సేపటిలో వెల్లడవుతుంది.

పీడింగ్స్ ప్రకారం శ్రీ లేవర్‌కు ప్రియులు పంటా కా, ఫేజర్, పట్రాంజిలి, ఎమర్సన్‌లు గట్టి ప్రత్యర్థులు.

1960, 1961 ప్రెంచి ఛాంపియన్‌షిప్ పోటీలలో శ్రీ పంటా కా శ్రీ లేవర్‌ను ఓడించి వున్నారు. పోటీ శ్రీ నీల్ ఫ్రేజర్ రెండు పంచత్సరాలక్రితం వింబుల్డన్ ఫైనల్సులో శ్రీ లేవర్‌ను ఓడించి వున్నారు. దరిమిలా ఫ్రేజర్ మోకాలుకు ఆపరేషన్ జరిగింది. దీని దుష్ఫలితాలు తొలగిపోయినట్లు అన్నారు.

వింబుల్డన్ పోటీలలో (బ్రిటిష్ నేషనల్ ఆటగాడు శ్రీ కిరాన్ ఆమెరికన్ రీడ్ విన్నర్ ఫలితాలు తెలియవలసివున్నవి.

డిస్కస్‌తోలో ప్రమాణాధిగమనం

అమెరికన్ ప్రజ్ఞ

కాల్టన్ (కాలిఫోర్నియా) జూన్ 24; అమెరికన్ పబ్లిక్ ఛాంపియన్ కే. ఎ. ఓ. యోర్క్ డిస్కస్‌ను 202 అడుగుల రెండు అంగుళాల దూరంవిసిరి గిన్నీ (ప్రపంచ రికార్డును (199 అడుగుల 2½ అంగుళాలు) అధిగమించారు.

ఈ పూర్వపు రికార్డు ఎర్నెస్ట్ (ఫ్రాన్సిస్ 202 అడుగుల 2½ అడుగుల దూరం విసిరి రాగా కాని ఆ ప్రమాణం యింకా గుర్తింపబడలేదు.

మండుల కర్రీ అమానుషం

కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి ఆందోళన

హైదరాబాదు, జూన్ 28 : కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు నేడు మండుల కర్రీపట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తముచేసి "మండులను కర్రీ చేయడమను అమానుషం" అని అన్నారు.

డాక్టర్ రాజు సెంట్రల్ హాలు పంచ్లకు మూడవికి వ్యాధులు అప్పుడిలో పరిపాలనాభివృద్ధికు (ప్రారంభోత్సవము జరిపారు. పత్రికావిశ్వ ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఎస్. ఆర్. వెంకటరామప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భమున ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కూడా ప్రసంగించారు.

డాక్టర్ రాజు ఇలా అన్నారు: "దేశములో అస్థిరత్వం కలిగిన "పెకీయా రిస్టులు" కొరలేగావుంది. మూడవికి వ్యాధులను చికిత్సచేసే ప్రజలు 5 వేలమంది కావాలి. 10 లక్షలమందికి అప్పుడి పారిశ్రామికులను కల్పించవలసి వున్నది.

కాలు నేర్చిలో దేశము ఔషధాలవిషయంలో స్వయంసమృద్ధి మవుతుంది. అంటుజాడ్యాల నిర్మూలన, జీవన ప్రమాణము పెరుగుదల ఫలితముగా దేశములో ఆశాభావ శీఘ్రంగా పెరుగుతోంది. పసిబిడ్డ జీవితాలను 41 అయింది. దేశములో భారతీయులు సగటున 60 నేళ్ళ వరకు జీవిస్తారు. ప్రజలకు ప్రాథమిక తత్వపరిజ్ఞానము, ఆరోగ్య పాఠశాలలు పెంచగలిగితే ఆరోగ్య పరిస్థితి ఎక్కువగా మెరుగుపడుతుంది.

ఇప్పుడు ఆరోగ్యపరిస్థితి ఎక్కువగా ఎక్కువ మంది ప్రజలకు అందుబాటులో వుంది. మూడవికి వ్యాధులను చికిత్సచేసే ప్రజలు 5 వేలమంది కావాలి. 10 లక్షలమందికి ఆప్పుడి పారిశ్రామికులను కల్పించవలసి వున్నది.

కాలు నేర్చిలో దేశము ఔషధాలవిషయంలో స్వయంసమృద్ధి మవుతుంది. అంటుజాడ్యాల నిర్మూలన, జీవన ప్రమాణము పెరుగుదల ఫలితముగా దేశములో ఆశాభావ శీఘ్రంగా పెరుగుతోంది. పసిబిడ్డ జీవితాలను 41 అయింది. దేశములో భారతీయులు సగటున 60 నేళ్ళ వరకు జీవిస్తారు. ప్రజలకు ప్రాథమిక తత్వపరిజ్ఞానము, ఆరోగ్య పాఠశాలలు పెంచగలిగితే ఆరోగ్య పరిస్థితి ఎక్కువగా మెరుగుపడుతుంది.

మంత్రి రాజు మాట్లాడుతూ రామ్పూర్‌లో 70 వేల మూడవికి వ్యాధులు వున్నాయని, వారికి ఆప్పుడి పారిశ్రామికులను చూపించవలసి వుందని చెప్పారు. ప్రస్తుతము 1100 పడకల కర్రీము వున్నాయన్నారు. ఈ పరిస్థితి ఎదుర్కొనుటకు ప్రపంచ ఆరోగ్యసంస్థ సహాయం కొనవలసిందిగా కేంద్రాన్ని అర్థించారు.

ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి సభాధ్యక్షతలోను జరిగిన ఈ సభలో ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికులకు ఆరోగ్యపరిస్థితి ఎదుర్కొనుటకు ఇప్పటినుండి సంసిద్ధం కావలసివుంది అన్నారు.

శ్రీ సీతారామ, పవాడ్ మాట్లాడుతూ రామ్పూర్‌లో 70 వేల మూడవికి వ్యాధులు వున్నాయని, వారికి ఆప్పుడి పారిశ్రామికులను చూపించవలసి వుందని చెప్పారు. ప్రస్తుతము 1100 పడకల కర్రీము వున్నాయన్నారు. ఈ పరిస్థితి ఎదుర్కొనుటకు ప్రపంచ ఆరోగ్యసంస్థ సహాయం కొనవలసిందిగా కేంద్రాన్ని అర్థించారు.

ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి సభాధ్యక్షతలోను జరిగిన ఈ సభలో ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికులకు ఆరోగ్యపరిస్థితి ఎదుర్కొనుటకు ఇప్పటినుండి సంసిద్ధం కావలసివుంది అన్నారు.

ప్రాణ్యాం సీమెంట్సు

జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

ప్రాణ్యాం సీమెంట్సు, జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు మిత్రులు రు 85,88,500 లు రు 100 లు విలువగల 10,285 ప్రిఫరెన్సు షేర్లు, రు 100 లు విలువగల 2500 లు సాధారణ షేర్లు రూపములో పంచిరింత పలువారు. ఇదివరలో రు 61,06,175 లు చెల్లించబడిన మూలధనము వుంది.

ఇప్పుడు జారీచేస్తున్న ప్రిఫరెన్సు షేర్లలో 7500 లు షేర్లులకు జీవిత భీమాసంస్థ, 2885, షేర్లులకు పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ తీసుకుంటున్నారు. ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ 10 శాతం, ఇన్వెస్టుమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 5 శాతం, కెనరా ఇండస్ట్రియల్ బ్యాంకు 5 శాతం మొత్తం 25 శాతం సాధారణ షేర్లు పూచీపడ్డారు. దరఖాస్తులో రు 50 లు, కేటాయించినప్పుడు రు 25 లు, ఎరక్షన్సులోగా అడిగినప్పుడు మిగిలిన రు 25 లు చెల్లించే పద్ధతిన యీ షేర్లులను జారీచేస్తున్నారు. 1965 లో ఆధ్యక్షులు అయిన యీ రాంగారెడ్డి సీమెంటు ఫ్యాక్టరీ నిర్మించారు. ఈ ఫ్యాక్టరీలో సంవత్సరం రోజుకు 200 టన్నుల సీమెంటు తయారు అవుతోంది. సీమెంటుకు గిరాకీ ఎక్కువగా వున్నందున ఫ్యాక్టరీలో ఉత్పత్తిని అధికపరచేందుకు యాంత్రికపాటిగా డైరెక్టరు కాగలరాని. ఫ్యాక్టరీ ఉత్పత్తిని 500 టన్నులకు పెంచేందుకు కేంద్రప్రభుత్వము జారీ అనుమతిని కూడా పొందివున్నారు.

మార్కెటింగ్

తాడేపల్లి గూడెం మార్కెట్

తాడేపల్లి గూడెం, జూన్ 26 :

నిన్నటికంటా నేటి ధాన్యంధరలు ఇవి :

అక్కుల్లు 76 కేజీలు గానుము	రు. 26.00
నల్లకృష్ణ కొటుకలు	29.00
బస్తరి	35.00
బంగారు తీగలు	38.00
పచ్చిబియ్యం ఎగుమతి నరగల :	
అక్కుల్లు 76 కేజీలు గానుము	49.00
నల్లకృష్ణ కొటుకలు	46.00
బంగారు తీగలు	48.00
తుప్పుబియ్యం	
అక్కుల్లు	రు. 42.00
తీగలు	43.00

(పి. పి.)

మద్రాసు

మద్రాసు, జూన్ 25 :

పసిడి (8 గ్రాములు)	రు. 98.50
స్వచ్ఛమైన బంగారం (10 గ్రాములు)	రు. 128.25
నూనె బంగారం (10 గ్రాములు)	రు. 126.00
వెండి దిమ్మెలు రెడ్డి (1 కిలో గ్రాం)	రు. 219.00
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.25

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా అమ్మే ధర 3 యస్. యు. పి. కి రు. 177.50

326.80 కిలోగ్రాము తిరువన్నూరు రు. 151.00

(80 కిలోగ్రాము) వేరుశనగ పప్పులు (మేలురకంపంటు) పేపరుపంటు 68/69

(16.5 కిలోగ్రాము) ఎల్ యస్. యు. రు. 46—75

కోకోస్ రు. 46—00

ఎ రు. 46—00

కొబ్బరి

100 కి. గ్రాములు బస్తా రు. రూ. 115—50

యూనివర్సిటీ లా కాలేజి, ధార్వార్

నోటిఫికేషన్

1962-63 అకాడమిక్ యేడాదికి యీ యూనివర్సిటీ లా కాలేజి 1962 జూన్ 15 న తేదీన తెరవబడింది. ఈ మేడాడి మధ్యలోనే ఎల్. ఎల్. బి. తరగతిలో ప్రవేశము విద్యార్థులు చేర్చుకొనబడుతుంది. కాలేజి విద్యార్థులకు క్రమశిక్షణ కలిగివుండాలి, లైబ్రరీలో, క్రీడా సామాగ్రి, గ్రూప్ చర్చలు, మూట్ కోర్టులు మేర్పాటుచేసి ప్రత్యేక శిక్షణ యివ్వనలచివుండును. ప్రస్తుతము ప్రవేశములు 60 మందికి మాత్రమే యివ్వబడును. హాస్టళ్ళలో 40 మంది లా విద్యార్థులకు మాత్రము వసతిగలదు. యూనివర్సిటీ శీతలమండి కాలేజీలోను, హాస్టళ్ళలోను వేసవిలో దరఖాస్తులు పొందవచ్చును. దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరుతేది పూర్తిగింపు 30-6-62 తో అంతమగును.

బి. ఆర్. కవి, ప్రిన్సిపాల్.

ఆకాశవాణి

(తెలుగులో వార్తలు: ఉ: 7, మ: 1-50; సా: 7 ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9)

బుధవారం, జూన్ 27 :

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6.35 భక్తి గీతం : రామదాసు కీర్తనలు 6-58 వార్తలు (కడపటివరకు 7 15 సంగీతము (ఎలుగు పాడుచుండిరికే) 7-30 శ్రీ, ఆకాశవాణి యూత్ 8 15 హిం. వా. 8.30 హిందూస్థానీ సంగీతము.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (ఎలుగు పాడుచుండిరికే) 1-00 మహిళా కూటం స్త్రీల కార్యక్రమము 1-30 సంగీత విద్య: ఉయూర్ 2-00 విదేశ 2-10 ఉ. వా. 2-20 విదేశ 2.30 వార్తా పఠనములు.

సా॥ 6-00 పాటలు (పటములు 6.05 హిం. వా. 6-15 కన్నడ కోటలు 6-15 ఆకాశ (పదాన 7-30 కోటలు కోటిపాటలు 8.00 భగవద్గీత. వాణి సుప్రభాతం చుండి రికే) 8-30 సుప్రభాతం స్త్రీలకార్యక్రమం (పసంగము 8-10 ఎం. ఎ. యస్: కోటిపాటలు 9-15 ఉ. వా. 9-30 శ్రీ పండి రికే 9.45 సంగీత 10.00 మహిళా విశ్వ: ఉయూర్ 10-30 (పసారమవుతుంది.

హైదరాబాదు (బి)

(60.13 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎఫ్ 7-45 (పసారమవుతుంది. 8-00 ఎఫ్ 8-45 (పసారమవుతుంది.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎఫ్ 2.00 శ్రీ, ఆకాశవాణి పిల్లలకు 2-30 వార్తాపఠనం.

సా॥ 6-00 శ్రీ పిల్లలకు 6-05 (బా. వా. 6-15 (గామీణుల కార్యక్రమం 6-15 (గామీణుల కార్యక్రమం 7-15 (గామీణుల కార్యక్రమం 7-30 ఎఫ్ 7-45 (పసారమవుతుంది.

(41.7 మీటర్లు)

ఉ॥ 6-45 సంగీత వాణి 6-50 ప్రాథమిక 7. వాద్యసంగీతం 7-10 కోటి కార్యక్రమం 7-15 వా. వా. 7-30 పెద్దలకు కృష్ణమూర్తి 8. సుగుణ సంగీతం 8-15 (పసారమవుతుంది.

మ॥ 1. పిల్లలకు స్త్రీలకు (తిరుచ్చినుండి రికే) 1-20 వాణిజ్యం 1. హిం. వా. 1-50 తిరుచినుండి 2. వా. 2-10 వార్తా పఠనము.

సా॥ 5-30 వి. సంకీర్తన: హిం. 6-05 (బాంతీయ కేంద్రము 6-10 (గామీణులకు (తిరుచ్చినుండి రికే) 7-10 వా. వా. 7-30 పాటలు ముగ్ధ (పసారం 7-45 జానపదగీతం తిరుచ్చినుండి రికే) 8. వి. వా. జయంతి 8-30 గాలి కుప్పుస్వామి 9 ఎస్. పరిపాటులు: తేనాలి నుండి ఎఫ్ 9.30 జి ఎఫ్ 9.45 వి. ఎస్. విశ్వస్వామి: కావ్యపఠనం 10-30 (పసారమవుతుంది.

మద్రాసు (బి)

(211.8, 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎఫ్ ఎఫ్, 7-15 వాద్య గోష్ఠి, 7.30 ఎఫ్ ఎఫ్, 8-15 (పసారమవుతుంది.

(211.8, 49.80 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తిరుచ్చినుండి రికే), 12-30 (పసారమవుతుంది.

1 00 సంగీతం, 1 40 తిరుచినుండి 2 00 సుగుణగీతం, 2-10 (పసారమవుతుంది.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాఠ్యాంశ సంగీతం 5-50 పాటలు (పసారం, 6.05 ఎఫ్ ఎఫ్ 6-15 కార్యక్రమ సారం, 6-20 కథలు 7-10 బృందగానం, 7-30 పాటలు యంగోర్ రాగ విశ్వం, 7-45 పుస్తక పరిచయం సమీక్ష, 8.00 భగవద్గీత వాణి (తిరుచ్చినుండి రికే) 8. వి. వా. జయంతి 8-30 గాలి కుప్పుస్వామి 9 ఎస్. పరిపాటులు: తేనాలి నుండి ఎఫ్ 9.30 జి ఎఫ్ 9.45 వి. ఎస్. విశ్వస్వామి: కావ్యపఠనం 10-30 (పసారమవుతుంది.

విజయవాడ

(367.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి గీతం (హైదరాబాద్ నుండి రికే) 6 వి. (పసారమవుతుంది 7-15 సంగీతము 7-30 హైదరాబాద్ ఎఫ్ 8-15 హిం. వా. 8-30 (పసారమవుతుంది.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా కూటం హైదరాబాద్ నుండి రికే) 1-30 హైదరాబాద్ ఎఫ్ 2.00 వార్తాపఠనం మూడు.

సా॥ 6-00 శ్రీ పిల్లలకు 6-00 (బా. వా. 6-15 (గామీణుల కార్యక్రమం 7-15 (గామీణుల కార్యక్రమం 7-30 ఎఫ్ 7-45 (పసారమవుతుంది. 8-00 ఎఫ్ 8-45 (పసారమవుతుంది.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎఫ్ 2.00 శ్రీ, ఆకాశవాణి పిల్లలకు 2-30 వార్తాపఠనం మూడు.

సా॥ 6-00 శ్రీ పిల్లలకు 6-05 (బా. వా. 6-15 (గామీణుల కార్యక్రమం 7-15 (గామీణుల కార్యక్రమం 7-30 ఎఫ్ 7-45 (పసారమవుతుంది. 8-00 ఎఫ్ 8-45 (పసారమవుతుంది.

(41.7 మీటర్లు)

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (తిరుచ్చినుండి రికే) 1-00 మహిళా కూటం స్త్రీల కార్యక్రమము 1-30 సంగీత విద్య: ఉయూర్ 2-00 విదేశ 2-10 ఉ. వా. 2-20 విదేశ 2.30 వార్తా పఠనములు.

సా॥ 6-00 శ్రీ పిల్లలకు 6-05

సర్ సి. రామలింగారెడ్డి కాలేజి, ఏలూరు

తగుమ తెలుపబడిన ఖాళీలకు యోగ్యతా పత్రములతోగూడిన దరఖాస్తులు కరస్పాండెంటుగారికి 5-7-62 తేదీన గాని, అంతకు ముందుగాగాని స్వీకరించి చేయవలెను.

ఇంగ్లీషు, తెలుగునందు ట్యూటర్లు, ఫీజిక్సు, కెమిస్ట్రీ బాటనీ & జూఆలజీలందు డెమాన్‌స్ట్రేటర్లు మరియు కెమిస్ట్రీలో లెక్చరర్లు.

ట్యూటర్లు, డెమాన్‌స్ట్రేటర్ల ఖాళీలకు పోస్టుగ్రాడ్యుయేట్లు మరియు అనర్హులు అర్హతలుగల వారికి ప్రాధాన్యతి చూపబడును. యూనివర్సిటీవారిచే నిర్ణయించబడిన జీతము మరియు మామూలు రేట్లుగల కరణపు రేటు యివ్వబడును.

అర్హతలు, వయస్సు, కులము మరియు పూర్వపు అనుభవము మొదలగువాటిని తెలుపవలెను. దరఖాస్తులయొక్క కాపీలను రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్సిటీ, వారికి మరి వారికి పంపవలెను.

కోరినచో అభ్యర్థులు తమ స్వంతి ఖర్చులతో యింటర్వ్యూకు హాజరు కావలసియుండును.

విజయవాడ, 22-6-62 } (కే. పి. రాజు), కరస్పాండెంటు.

ఆంధ్రప్రదేశ ప్రభుత్వము సాంకేతిక విద్యాశాఖ

కాకినాడ, బాలికల ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రవేశములు:-

I. క్రింద యివ్వబడిన కోర్సులలో కాకినాడ, బాలికల ప్రభుత్వపాలిటెక్నికులో ప్రవేశించుటకు బాలికలనుండి దరఖాస్తులు ప్రిన్సిపాల్ గారికి 10-7-62 నగాని లేక అంతకు ముందుగాగాని చేరవలెను.

1. లైసెన్సియేట్ ఇన్ రేడియో ఇంజనీరింగు
2. ,, సివిల్ ఇంజనీరింగు.
3. డిప్లామాకోర్సు ఇన్ కమర్షియల్ ప్రాక్టీస్.
4. సర్టిఫికేటు కోర్సు ఇన్ అర్కిటెక్చర్.

నిర్ణీతమైన దరఖాస్తు ఫారములు ప్రతి ఫారమునకు 50న.పై॥ చొ॥ రొఖముగా గాని లేక మనియార్డరుద్వారా గాని కట్టి స్వంతిచిరునామాగల 15 న. పైసల కవరు ప్రిన్సిపాల్, ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్, కాకినాడ, వారికి పంపి పొందవచ్చును.

II. కమర్షియల్ ప్రాక్టీస్‌లో డిప్లామా కోర్సు 2 సం॥; మిగిలినకోర్సు ఒక్కొక్కటి 3 సం॥ కాలము.

III. ఆంధ్రప్రాంతమునకు చెందినఅభ్యర్థినులు మాత్రమే ప్రవేశమునకుఅర్హులు. వారు ఈ క్రింది అర్హతలు కలిగియుండవలెను:

1. ప్రవేశంకోరు సంవత్సరమున జూలై 1-వ తేదీనాటికి అభ్యర్థిని 15 సం॥ నాటి 21 సం॥ పూర్తికాకుండా యుండవలెను. అయితే వెనుకబడిన జాతులు, ఆంగ్లో - ఇండియనులకు 1 సం॥, షెడ్యూలు కులములకు/తెగలకు 3 సం॥ ల వరకు వయోపరిమితి సడలింపబడును. ఏ పరిస్థితిలోగాని, దేనివిషయములోగాని కనీస వయోపరిమితిలో ఎట్టి సడలింపులు చూపబడవు.

2. (i) యస్. ఆర్. ఇ. మరియు యస్.సి.ఇ. లలో ప్రవేశము కోరు అభ్యర్థినులు కాంపోజిట్ లెక్కలతో ఎస్.ఎస్.ఎల్.సి. లేక అప్పటి లెక్కలతో మెట్రిక్యులేషన్ లేక ఆంధ్రప్రభుత్వముచే గుర్తింపబడిన ఇంటర్మీడియేట్ పరీక్ష లేక అంతకు సమానమగు అర్హత కలిగియుండవలెను.

(ii) కమర్షియల్ ప్రాక్టీస్ లో డిప్లమా కోర్సునందు ప్రవేశింపదలచిన అభ్యర్థినులు ఎస్.ఎస్.ఎల్.సి. లేక మెట్రిక్యులేషన్ లేక ఇతర సమానమైన అర్హత కలిగియుండవలెను.

(iii) ఆర్కిటెక్చర్ లో ప్రవేశింపగోరిన అభ్యర్థినులు గుర్తింపబడిన విశ్వవిద్యాలయమునుండి లెక్కలు మరియు ఫిజిక్స్ పైన్సుతో పి.యు.సి. లేక సమానమైన అర్హత కలిగియుండవలెను.

IV. ప్రతిదరఖాస్తుతో అరెస్టు చేయబడిన అర్హతగల పరీక్షా మార్కుల షీటు, వయస్సు సర్టిఫికేటు కాపీ మరియు అభ్యర్థిని పనుకబడిన జాతులు/షెడ్యూలుకులము/తెగలకు చెందినవారని తెలుపుచో ఆ సర్టిఫికేటు రిజిస్ట్రార్ అధికారిచేగాని లేక డిప్యూటీ తహసీలుదారునకు తక్కువ కాకుండా వారిచేగాని ధృవీకరింపబడవలెను.

V. జీతము: ట్యూషనునకు ఫీజు తీసుకొనబడదు. అయితే అభ్యర్థిని ప్రవేశించుచున్నపుడు ఈ క్రింద తెలిపిన మొత్తము కట్టవలెను:

అటెండెన్స్ ఫీజు	రు. 15/-
స్కూల్ రోగ్రెస్	2/-
అథలెటిక్ ఫీజు	5/-
* కాషన్ డిపాజిట్టు	10/-

* (ప్రవేశించునపుడు ఒకే ఒకసారి మాత్రమే చెల్లించవలెను.)

VI. స్కాలర్‌షిప్పులు: ప్రవేశించిన వారిలో 25 శాతము అభ్యర్థినులకు నెలకు 50/- రూపాయల చొప్పున సం॥ లో 10 నెలలు మెరిటో మరియు నష్టి ఆధారముగా తీసుకొని స్కాలర్‌షిప్పులు ఇవ్వబడును.

హైదరాబాదు, } డైరెక్టర్, హైదరాబాదు. } సాంకేతిక విద్యాశాఖ.

దక్షిణ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

నెం. SR/1/62

షెడ్యూల్డు కులములకు మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థుల నుండి ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇతర కులములవారి దరఖాస్తులు గమనింపబడవు.

1 వర్గం: హెడ్ (డ్రాఫ్ట్స్‌మన్ సివిల్) జీతము స్కేలు రు.335-485 (ఎఎస్) ఒక యేడాదిపాటు యిచ్చే కాలమాన కాలము నెలకు రు 275 స్టైయిఫండు యివ్వబడును ఖాళీలసంఖ్య 1. షెడ్యూలు తెగలకు కేటాయింపబడినది. వయస్సు: 1-7-62 తేదీకి 20-35 యేండ్ల మధ్య ఉండవలెను. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటీనుండి సివిల్ ఇంజనీరింగునందు డిగ్రీపొందియుండవలెను.

2 వర్గం: ఫోర్మన్ (క్లోతింగ్ ఫ్యాక్టరీ) జీతము స్కేలు రు.450-575 (ఎఎస్) ఖాళీలసంఖ్య 1. షెడ్యూలు కులములకు కేటాయింపు. 1-7-62 తేదీ 25-50 సంవత్సరముల మధ్య ఉండవలెను. అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన అర్హతలతో ఇంగ్లీషునందు మంచి స్థాయి ఉండవలెను. చక్కని డిజైనర్, కట్టర్ గానుండుటా పురుషుల ఉడుపులను యే రకములో నైనా కత్తిరింపగల సామర్థ్యము, క్లాత్ సమూనాలు, మార్జిన్ లేస్ తయారు చేయగల శక్తియున్ను ఉండవలెను. క్లాత్ సమూనాలగ్రేడింగునందు మంచి పరిజ్ఞానమున్ను, లేబర్ ను, కంట్రోలు చేయుశక్తి ఉండవలెను. టెయిలరింగు, కట్టింగులో గవర్నమెంటు పరీక్షు కావలెను. ఏదైన ఒక విదేశీయ డిప్లామా కూడా పొందియుండవలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు రు. 3500 రొఖము డిపాజిట్టుగా చెల్లించి అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

3 వర్గం: అసిస్టెంటు ఫోర్మన్ (క్లోతింగ్ ఫ్యాక్టరీ) జీతము స్కేలు రు. 370-475 (ఎఎస్) ఒక ఖాళీ షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది. వయస్సు, అర్హతలు: పై 2వర్గము వలెనే, ఎన్నుకొనబడినఅభ్యర్థులు నెమ్మ్యా రిటైనర్ రు. 2000 చెల్లించి, అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను.

4 వర్గం: కోర్టు ఇన్‌స్పెక్టర్: స్కేలు రు. 250-380 (ఎఎస్) ఒక ఖాళీ షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది. వయస్సు 1-7-62 నాటికి 20-35 యేండ్ల మధ్య ఉండవలెను. అర్హతలు: లా గ్రాడ్యుయేటు అయి, 3 యేండ్లు కోర్టులో పీడుగా పనిచేసిన అనుభవము ఉండవలెను. లా గ్రాడ్యుయేట్లుగా వుంటూ రైల్వేలో పనిచేస్తున్నవారు కూడా - తొలుగైల్వే అడ్మిని స్ట్రేషన్‌లో యే బ్రాంచిలోనైనా కనీసం అయిదుయేండ్లు పనిచేసి వున్నచో - దరఖాస్తు చేయవచ్చును. స్త్రీఅభ్యర్థినులుకూడా దరఖాస్తు చేయవచ్చును.

5 వర్గం: అసిస్టెంటు (డ్రాఫ్ట్స్‌మన్ అప్రెంటిస్-(ఎలెక్ట్రికల్) జీతం స్కేలు: రు 150-240 (ఎఎస్) రోజుకు యివ్వబడే ఒకేడాది కాలము నెలకు రు80 స్టయిఫండు మరియు యితర కరువు బత్తెము అలవెన్సులు యివ్వబడును. ఒక ఖాళీ షెడ్యూల్డు కులములకు కేటాయింపబడినది. వయస్సు తేదీ 1-7-62 కి 20-35 యేండ్ల మధ్య ఉండవలెను. అర్హతలు: మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానికి సమానమయిన పరీక్షతో ఎల్.ఇ.ఇ.పరీక్షప్యాసైవుండవలెను. డిప్లామాగల అభ్యర్థులకు ప్రాధాన్యము ఉండవలెను. ఎన్నుకొనబడిన అభ్యర్థులు రు. 100/-ల రొక్కమును డిపాజిట్టుగా కట్టవలెను. స్త్రీఅభ్యర్థినులుకూడా దరఖాస్తు చేయవచ్చును.

6. వర్గం: ట్రెయిన్ ఎగ్జామినర్ అప్రెంటిస్ (ట్రాక్షన్) జీతము స్కేలు రు. 150-240 (ఎఎస్) (అప్రెంటిస్ కాలము ఆరు నెలలు. ఈ కాలంలో నెలకు రు. 100/- స్టయిఫండు ఇవ్వబడును. ఇది మారవచ్చును) 2 ఖాళీలు షెడ్యూల్డు కులములకు కేటాయింపు అయినది. వయస్సు: 1-7-62 తేదీకి 18-30 సం॥ ల మధ్య ఉండవలెను. అర్హతలు: ఎల్.ఇ.ఇ. పరీక్ష కావాలి లేక దానికి సమానము. డిప్లామాకూడా ఉండవలెను మరియు (i) ఎలెక్ట్రికల్ (ట్రాక్షన్‌నందు (ii) (ఎ) ఎ. పి. & డి. సి. మోటార్లు స్టార్టర్లు (బి) ఆల్టర్నేటర్ టైపులో పహా సోలేజ్ బ్యాటరీలయందు (సి) రక్షణమార్గము, రిలేస్ మరియు (డి) కంప్రెసర్‌లు, ఎగ్జాస్టర్లు యందుఅనుభవంగలవారినిగమనించెదరు.

2. లేక తత్సమానతతోడు అప్పటి కప్పుడు వలసిన యోగ్యతల ప్రకారం ఇతర అలవెన్సులుకూడా చెల్లించబడును.

3. దరఖాస్తులు నిర్ణయించిన ఫారములలోనే పంపవలెను. ఈ ఫారములకు షెడ్యూల్డు కులములు/తెగలవారు 25 న. పైసలు చెల్లించి, ముఖ్యమైన రేడియో రైల్వేస్టేషన్‌నుండిగాని పొంది, పర్సనల్ ఆఫీసరు(రిజర్వేషన్), జనరల్ మేనేజర్స్ ఆఫీసు, దక్షిణ రైల్వే, పూర్కొటా,మద్రాసు-3,వారికి14-7-1962 తేదీన సా॥ 5 గంటలలోగా ఈ క్రింది వానితో చేర్చుట పంపవలెను:

1. వయస్సు, విద్య,సాంకేతిక అర్హతలు & కులం విషయమై తగిన నిదర్శనములను ధృవపత్రపు నకళ్ళన్ను మరియు

2. లోగడ అనుభవం, సర్వీసు వున్నచో అవివరములు తెలిపే స్టేటుమెంటు.

ఫలితములు తెలిపికొనగోరువారు స్వంత అడ్రసుతో కవరు పంపవలెను. ఈ విషయమై యేటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.ఎట్టి కొన్యాపిలింగ్ చేసినా అభ్యర్థి ఉద్యోగములకు అనర్హుడుగా భావింపబడును.

మద్రాసు-3. జనరల్ మేనేజర్



చిత్తూరు హిందీ ప్రచార సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల ఉపన్యసించినప్పటి చిత్రం. పరీక్షలలో నెగ్గినవారికి వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

విజయవాడ - బందరు రైళ్లవేగం హెచ్చింపు

బ్రాడ్‌గేజిగా మార్పు పూర్తి అయిన తరువాత చేయనున్నట్లు ప్రకటన

విజయవాడ, జూన్ 28: మచిలీపట్నం - విజయవాడ, భీమవరం - గుడివాడలమధ్య రైళ్ళవేగమును విజయవాడ - మచిలీపట్నం మార్గము బ్రాడ్‌గేజిగా మార్చడము పూర్తి అయినతరువాత హెచ్చించనున్నారు.

ఈ నెల 11 వ తేదీన వాల్తేరులో జరిగిన విజయవాడ డివిజన్ రైల్వేవాడకము దార్లసలహాసంఘం సమావేశమునకు ఈవిషయం తెలియజేయబడింది.

డివిజనల్ సూపరింటెండెంటు స్థానే డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. జి. రామన్. కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ డి. జగన్నాథము సమావేశమును నిర్వహించారు.

గత సమావేశములో చర్చించిన ప్రతిపాదనలపై తీసుకున్న చర్యలను సభ్యులకు వివరించారు.

విజయవాడ తెనాలి, గూడూరు లాంటి ముఖ్యమైన స్టేషన్‌లలో స్త్రీల నిమిత్తము విడిగా బుకింగ్ ఏర్పాట్లు చేయుట, బుకింగ్ ఆఫీసులను పగళ్లు మూసి తెరవడము గూర్చి చర్చజరిగింది. గుంటూరు స్టేషన్‌లో బహిరంగ ప్రకటనలకు పరికరాలు ఏర్పాటుచేయబడినవని, త్వరలో తెనాలిలో ఏర్పాట్లు చేస్తారని సభ్యులకు తెలియజేయబడింది.

మెయిల్, ఎక్స్‌ప్రెస్‌బసు ఆగే స్టేషన్‌లలో ప్లాట్‌ఫారముల పొడుగు పెంచనున్నట్లు, సంగం జాగర్లమూడి స్టేషన్‌లో మంచినీటి పంపులను ఏర్పాటు చేయనున్నట్లు, తెనాలిలో గుడ్సు షెడ్డు కొడ్డుపై విద్యుద్దీపాలు అమర్చనున్నట్లు కూడా రైల్వే అధికారులు సలహాసంఘం సభ్యులకు తెలియజేశారు.

సలహాసంఘం టైం-టేబిల్ మార్పులు గురించికూడా పరిశీలించారు. మచిలీపట్నం - విజయవాడ, భీమవరం - గుడివాడలమధ్య రైళ్ల వేగము హెచ్చింపు గూర్చి చర్చ జరిగింది. విజయవాడ - మచిలీపట్నం మార్గము బ్రాడ్ గేజ్ చేయడము పూర్తి అయినతరువాత రైళ్ల వేగము హెచ్చించ బడుతుందని, గుడివాడలో వీలుగా కనెక్షనులు ఏర్పాటు చేయనున్నట్లు సభ్యులకు తెలియజేయబడింది.

విజయవాడ - బొంబాయి మధ్య ఒక రైలును నడిపే విషయాన్ని కేంద్ర రైల్వేకి సిఫార్సు చేయుటకు సలహా సంఘంవారు అంగీకరించారు.

విజయవాడనుండి గుడివాడకు ఉదయం పూట పోయే పరిదైనరైలు లేనందున విజయవాడనుండి 1034 నం బరు రైలు వేళలను మార్చాలని సిఫార్సు చేశారు.

శ్రీ ఆర్. గోవర్ధన్

మొరాజా - టునీసియాలలో భారత రాయబారిగా పనిచేసిన వీరిని నియోగ్ జాం అంతర్జాతీయ అణ్వాయుధ సంఘం అధ్యక్షుడుగా నియమించారు.

కొల్హాపూర్ రాజు దత్తస్వీకారానికి ప్రజల నిరసన

నగరంలో హర్తాళ్ ప్రదర్శనలు: పోలీసులచే బాష్పవాయు ప్రయోగం: కిర్పాన్

40 మంది కాన్‌స్టేబిల్స్, 6 గురు ఆఫీసర్లకు రాళ్ల దెబ్బలు: 60 మందికిపైగా అరెస్టు

కోల్హాపూర్, జూన్ 24: కోల్హాపూర్ సంస్థానాధీశుడు రాజా సాహెబ్ నాగపూర్‌కు చెందిన రాజపరివారపు దిలీప్ సింగ్ రాజీని దత్తతచేసుకుని వారసునిగా స్వీకరించాలనుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు విపరీతమైన తీవ్రతలో ప్రదర్శనలు చేశారు.

'న్యూ పూలెస్' ముందు ప్రదర్శకుల పదులుగురికి తేలదడానికి పోలీసులు, 62 బాష్పవాయు 'గోళాలను ఉపయోగించారు.

జిల్లాపోలీసు అధికారితో పాటు 40 మంది పోలీసులు గాయపడ్డారని, అరుగురు ఆఫీసర్‌లకు ప్రజలు విసిరిన రాళ్లు బాగాతగిలాయని తెలుస్తోంది. 6 గురు పౌరులను తీవ్రగాయాలైనందున ఆస్పత్రిలో చేర్చారు. 60 మందిని అరెస్టు చేశారు.

ప్రజలు ఒక లీపును రెండు కార్లను ధ్వంసంచేశారని కిటికీలు రాళ్లతో చితగొట్టారని పోలీసుల కథనం. జిల్లా మాజిస్ట్రేట్ 144 వ సెక్షన్ విధించారు. సెక్షన్ 87 ను కూడా అమలుచేస్తున్నారు.

నగరమంతా యించుమించు హర్తాళ్ జరిపింది సినిమాలు మూసివేశారు. బస్సులు ఆపేశారు. ఈ ప్రదర్శనలకు కే. శే. కోల్హాపూర్ రాజారామ్ మహరాజ్ పతీమణి శ్రీమతి రాణీవిజయమాల అధ్యక్షత వహించారు. ఈ విజయమాల మనుమణ్ణి దత్తు చేసుకోమని కోరుతూ కోల్హాపూర్ రాజకుటీరాల రాయబారం పంపారుకూడా. కాని దానిని మహారాజా తిరస్కరించారట. అదే యీ హర్తాళ్‌లకు, ప్రదర్శనలకు కారణమని తెలుస్తోంది.

పట్టణ ఆస్పత్రుల సలహా సంఘం

కేంద్రంచే ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 24: ఢిల్లీ తదితర పెద్ద పట్టణాలలోని ఆస్పత్రుల ఎమర్జెన్సీ, కాస్యాల్టీ సర్వీసులను సమన్వయపరచటానికి వాటి నిర్వహణను మెరుగుపరిచే మార్గాలనిర్వహణానికిభారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

సంఘానికి ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరక్టర్ జనరల్ డా. ఎస్. జంగల్‌వాలా అధ్యక్షులు. ఆరోగ్య మంత్రిత్వశాఖ సహాయకార్యదర్శి శ్రీ ఎ. ఎస్. బఘేల్, అయుధసేనల వైద్య దళం సలహాదారు సర్జన్ డైరెక్టర్ జనరల్, బ్రిగేడియర్ పి. టి. జోసఫ్, నిల్లారు క్రైస్తవ వైద్యకళాశాల ప్రిన్సిపాల్, డా. జాన్‌బ్రాంచంద్ర, ఆరోగ్యశాఖ డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, డా. ఎం. జె హెచ్. రైటర్ సంఘంలో సభ్యులు.

పశ్చిమటర్కీలో వరదలు 15 మంది దుర్మరణం

ఇస్తాంబుల్, జూన్ 24: పశ్చిమ టర్కీ తీర ప్రాంతంలో వానలు భారీగా కురిసినందున వచ్చిన వరదలలో 15మంది మరణించారు. బురో ముండరిస్ అనే నది పొంగి పొరలుతున్న సమయంలో బ్రిడ్జిపైనుండి పదిని దాటుతున్న ఒక లారీ బ్రిడ్జి కూలటంతో పడిపోయింది. లారీలోని 7 గురూ మరణించారు. దాదాపు 500 పశువులు వరదలలో మునిగిపోయాయి.

కమ్యూనిస్టు పక్షం కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 24: జూన్ 28 నుండి 8 వరకు ఢిల్లీలో జరుగనున్నదని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యనిర్వాహక సంఘ సమావేశం అదే తేదీన ఢిల్లీలో జరుపబడుతుందని ఇచటి కమ్యూనిస్టుపక్షం కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

కొత్త రూపాయి నాణెం

జులై 2 న విడుదల

న్యూఢిల్లీ, జూన్ 24: దశాంశ నాణాలుగల రూపాయి నాణాన్ని జూలై 2, 1962 నుండి భారత రిజర్వు బ్యాంకు కార్యాలయాన్నీ విడుదల చేస్తారని అటుపై జిల్లా ట్రెజరీలు దేశంలోని ఇతర ముఖ్య కేంద్రాలు రూపాయి నాణాలను విడుదల చేస్తాయని ముద్రణా సంస్థలనుండి పరిమాణాలు లభ్యమైనప్పుడల్లా విడుదల చేస్తాయని నేడు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ఈ కొత్త నాణెం బరువు 5 గ్రాములు. దీని ఆకారం గుండ్రంగా వుంటుంది. బరువు 10 గ్రాములు. ప్రస్తుతం ప్రచారంలోవున్న రూపాయి నాణాల బరువుకన్నా ఇది కొద్దిగా తక్కువ. దశాంశ భాగంవైపు నాణెం ముద్రించిన సంవత్సరం 1962 చేయబడి వుంటుంది. అంతర్జాతీయ సంఖ్యలో నాణెం విలువ వ్రాయబడి వుంటుంది. దానిపైన హిందీలో 'రుపయా' అని క్రింద ఇంగ్లీషులో 'రూపీ' అని అక్షరాలతో వ్రాస్తారు.

కొత్తవి వచ్చినా పాత రూపాయి నాణాలుకూడా వాటితో పాటు ప్రచారంలో వుంటాయని ప్రకటన పేర్కొన్నది.

సరైన విద్యావిధానానికి మద్రాసుప్రభుత్వం కృషి

సంవత్సరాంతానికి తుదినిర్ణయం: ఇక ప్రయోగాలుతగనిశ్రీభక్తవత్సలం హెచ్చరిక

మధురై, జూన్ 24: పిల్లల విద్య విషయంలో ప్రయోగాలు ఇకపై ఎంతో మాత్రమూ కొనసాగరాదనీ, ఒక నిర్దిష్టమైన విద్యావిధానాన్ని రూపొందించాలనే ఆదుర్దాతో తాము ఉన్నామనీ, విద్యా వ్యవస్థపై సంవత్సరాంతానికి తుదినిర్ణయం చేయగలమనీ మద్రాసు విద్యామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడిక్కడ అన్నారు.

ఆంగ్ల భాషాభ్యాస అవసరతపై మంత్రి ఉద్ఘాటించారు.

కోయంబత్తూరులోని కొన్ని కళాశాలలో తమిళాన్ని బోధనాభాషగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టటం జరిగిందనీ, అయితే ఎక్కువమంది విద్యార్థులీఅకాశాన్ని వినియోగించుకోవటంలేదనీ, ప్రయోగ ఫలితాలు తెలుసుకోకుండా ఈ పద్ధతిని ఇతర కళాశాలలోకూడ ప్రవేశపెట్టమనటం సబబుకాదనీ ఆయన అన్నారు.

పాఠ్యగ్రంథాలను జాతీయం చేయవలసిన అవసరాన్నికూడ శ్రీ భక్తవత్సలం వివరించారు.

రైల్వే గుమాస్తా లంచం పట్టాడన్న కేసు కొట్టివేత

కిందికోర్టు విధించిన కారాగారశిక్ష హైకోర్టు అప్పీలులో రద్దు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 24: భారత శిక్షాస్మృతి 161 వ సెక్షన్ క్రింద శిక్షకు గురిఅయిన దక్షిణ రైల్వే గుమాస్తా వి. శ్రీనివాసన్ చేసుకున్న అప్పీలును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మహమ్మద్ అహమ్మద్ శుక్రవారం నాడు అనుమతించారు.

వి. శ్రీనివాసన్ సూళూరుపేటలోని దక్షిణరైల్వే పర్చేసింగ్ వేయిన్‌స్పెక్టర్ కార్యాలయంలో గుమాస్తాగా పనిచేస్తుండేవాడు. ఇతడు కాంట్రాక్టర్ గ్యాంగు కూలీగా పనిచేస్తున్న పి. డబ్ల్యు. కాశేవద్దనుండి 60 రూపాయలు లంచం పుచ్చుకున్నాడనీ, కాశేను కాంట్రాక్టర్ గాంగ్ కూలీగా ఖరారు చేయటానికిగాను ఈ లంచం తీసుకొబడిందనీ ఆరోపణ పైమైంది. తనను లంచం అడుగుతున్న విషయాన్ని కాశే ఆ సమయంలో విజయవాడలో క్యాంపు చేస్తున్న హైదరాబాదు ప్రత్యేక పోలీసు సిబ్బంది ఇన్‌స్పెక్టర్‌కు తెలియచేశాడు. అంతట ఇన్‌స్పెక్టర్ కశేవద్దనుండి లంచం పుచ్చుకున్న తరువాత నిందితుని నుండి ఆ మొత్తాన్ని స్వాధీనంచేసుకున్నారు.

ఆ తరువాత ప్రత్యేక పోలీసు సిబ్బంది కేసులు విచారించే ప్రత్యేక జడ్జీ (కింద్రాబాద్) ముందు శ్రీనివాసన్‌పై కేసు దాఖలు చేయబడింది.

పోలీసులు తనవద్దనుండి ధనం స్వాధీనం చేసుకున్నమాట నిజమేనని, అయితే తాను ఆ ధనాన్ని లంచంగా తీసుకోలేదనీ ముద్దాయి వాదించాడు. ఆ రోజున కాశే తనను తన ఆఫీసులో కలుసుకుని కొన్ని నిమిషాలు మాట్లాడాడనీ, ఆ తరువాత వెళ్లిపోయాడనీ, వెళ్లినవెంటనే తన టేబులుపై 60 రూపాయలు కనిపించాయనీ, ఆ 60 రూపాయలు కాశేమరచి ఉంటాడని భావించి ఆ మొత్తాన్ని తీసుకొని బయటికివచ్చి కాశేను పిలవబోతుండగా పోలీసులువచ్చి తనను పట్టుకున్నారని ముద్దాయి వాదించాడు.

ఉద్యోగం ఖరారు కాకపోవటానికి తానే కారణమని కాశే భావించి ఉంటాడనీ అందువల్ల తన్ను పట్టించాడనీ నిందితుడు వాదించాడు.

కేసు విచారించిన ప్రత్యేకజడ్జి నిందితుని వాదాన్ని అంగీకరించక, ధనం పుచ్చుకున్నట్లు నిందితుడే అంగీకరించాడనీ, ఈ ధనాన్ని లంచంక్రింద తీసుకున్నాడని భావించవచ్చుననీ, అభిప్రాయపడిన ప్రత్యేక జడ్జి నిందితునికి లంచం పుచ్చుకున్న నేరానికి ఐ. పి. సి. 161 క్రింద ఆరు నెలలు కఠినశిక్ష విధించారు.

అందుపై నిందితుడు అప్పీలుచేయగా అప్పీలును అనుమతిస్తూ హైకోర్టు న్యాయమూర్తి తమ తీర్పులో ఇలా అభిప్రాయపడ్డారు.

కాశే ఉద్యోగం ఖరారు కాకపోవటానికి కారణం అతనికి సంబంధించిన పోలీసు విచారణ అందకుండా ఆలస్యం కాకపోవటమే. ఈ విషయంలో నిందితుడు తనకు సహాయం చేయజాలడని కాశేకు బాగా తెలుసు.అందువల్ల కాశే నిందితునికి లంచం యిస్తానని ఉండడు. లంచం ధనంగా పేర్కొనబడుతున్న మొత్తం తనచేతికి పరిస్థితులలో అందినదే నిందితుడు వివరించాడు. ఇది అంగీకారయోగ్యంగా కనిపిస్తున్నది దీన్ని ఋజువు చేయటానికి సాక్షులను పరీక్షించటంకూడ జరిగింది.

కాశే ఉద్యోగంఖరారుచేయించేవిషయంలో మరో రైల్వే ఉద్యోగి పైవలకుబడి ఉపయోగిస్తానని చెప్పి నిందితుడు లంచం గ్రహించి ఉంటాడని ప్రత్యేకజడ్జి అభిప్రాయపడినా పోలీసులు దాఖలుచేసిన ఛార్జిషీటులో కానీ కోర్టువారు సిద్ధంచేసినఛార్జీ, ప్రాసిక్యూషన్‌వారు ప్రవేశపెట్టినసాక్ష్యంలో కానీ అలాంటిఆరోపణలేదు. అంతే కాక నిందితుడు అధనాన్ని లంచంగా గ్రహించదలచిఉంటేఅతడు ఆమొత్తాన్ని తన ఆఫీసుగదిలో రహస్యంగా తీసుకొని ఉండేవాడుకాని బహిరంగంగా వరండాలో తీసుకొని ఉండేవాడుకాడు.

ఈ పరిస్థితులలో పలమన్ని యిప్పించిన ధనాన్ని నిందితునివద్దనుండి పునః స్వాధీనం చేసుకున్నం మాత్రాన దాని మొరాజా - టునీసియాలలో భారత రాయబారిగా పనిచేసిన వీరిని నియోగ్ జాం అంతర్జాతీయ అణ్వాయుధ సంఘం అధ్యక్షుడుగా నియమించారు.

యం పూట వెళ్లే పరిదైనరైలు లేనందున విజయవాడనుండి 1034 నం బరు రైలు వేళలను మార్చాలని సిఫార్సు చేశారు.

రోడ్డుషియాలను వేరుచేసితీరాలి

కెన్నెత్‌కౌండా హెచ్చరిక

లసాకా, జూన్ 24: ఉత్తర దక్షిణ రోడ్డుషియాలను వేరుచేయకపోతే మిగిలేదేమీ ఉండదని ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కెన్నెత్ కౌండా హెచ్చరించారు.

ఫెడరేషన్ నుండి న్యాసాలాండ్‌ను మాత్రం వేరుచేసి ఉత్తర దక్షిణ రోడ్డుషియాలను కలిపి ఉంచితే బ్రిటన్ ఘోరమైన తప్పిదాన్ని చేసిన దౌతుందనీ, ఇలాచేస్తే పక్షులల్లా ఉత్తర రోడ్డుషియా పరిశ్రమలన్నీ దెబ్బతినగలవనీఅయన అన్నారు.

దక్షిణ రైల్వే

దక్షిణ రైల్వేపై ధనుష్కోటి ఫయర్ - తిరైమున్నార్ ఫయర్ మధ్య పాసింజర్లు, పామాసులు, పార్సిల్, గూడ్సు మొదలగువని రవాణాకై నడపబడుచున్న ఫ్రీక్వెంట్ సర్వీసు, దక్షిణ రైల్వే స్టేషన్ల మధ్య, వయా మరియు లంక ప్రభుత్వ రైల్వే స్టేషన్ల మధ్య వారమునకు 6 రోజులు బదులు 3 రోజులు మాత్రమే 15-7-62 నుండి నడుపబడును. పై తేదిమొదలు ధనుష్కోటినుండి మంగళ వారము, గురువారము మరియు శనివారములలో నడుపబడును. తిరైమున్నార్ ఫయర్ నుండి ఆదివారము, బుధవారము మరియు శుక్రవారములలో నడుపబడును.

రైలు సర్వీసు, ధనుష్కోటినుండి యిరువై పులకు మరియు తిరైమున్నార్ ఫయర్ నుండి యిరువై పులకు యథాప్రకారం ప్రతిరోజూ నడుపబడును.

చీఫ్ కమర్షియల్ మేనేజరింటెండెంటు.

ప్రకటన

కొత్తగా విడుదలైన మొత్తమునకు అధికంగా చందావచ్చింది

మేము విడుదలచేసిన రు. 50 లక్షల యిన్వెస్టిమెంటు కేపిటల్ కొత్త హక్కుల ఇష్యూకు చందాలు అపరిమితంగా వచ్చినవని తెలుపుటకు మేము మిక్కిలి సంతసిస్తున్నాము. సుమారు 15 లక్షల విలువగల అదనవాటాలకు వసూలైన హెచ్చు మొత్తమును అదనవాటాల దరఖాస్తుదార్లకు త్వరలోనే వాపసు పంపుచున్నాము.

టి. వి. పాయ్
మేనేజింగ్ డైరెక్టర్,

SYNDICATE BANK
ది కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: ఉడిపి, మైసూరు స్టేట్.

కుటుంబం అంతటికి ఉపకరించే సముచితమైన సబ్బు

మార్గో సబ్బు

అతి సౌకర్యమూ, రమ్యమైన వాసనలూ ఈ సబ్బు ప్రత్యేకం. పిల్లలకు అతి మృదువుగా వుండే దర్మాన్ని మర

గంటల పంచాంగం

శ్రీశుభకృన్నామ సం॥ జ్యేష్ఠ బ॥ నవమి 1962 సం॥ జూన్ 26 మంగళవారం మం॥ నవమి. ప. 1-54; రేవతి ప. 3-43; శేషవర్జ్యం. రా. 5-5 కు బ॥ దశమి జూన్ 27 బుధవారం బ॥ దశమి ప. 11-48; అశ్విని ప. 2-76; వర్జ్యం ప. 10-39 ల 12-10 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
వరవర యుపదేశము లన మనంబున కగు దా
నొరులకు నవి సేయుటనికి
కరదీపము వరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీశుభకృన్నామ సం॥ జ్యేష్ఠ బ॥ నవమి
మంగళ వార॥

కాశ్మీర్ తీర్మానం

భద్రతామండలిలో కాశ్మీరుపై ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టించాలన్న పాకిస్తాన్ పట్టుదల ఎట్టకేలకు నెగ్గింది. కాని ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టి నప్పుడే రష్యా దాన్ని వీటో చేస్తుందని అందరికీ తెలుసు. అందుకోసమే, అమెరికా ప్రతినిధి శ్రీ ఎడ్లాయ్ స్టీవెన్‌సన్ తీర్మానంపై ఓటింగు తర్వాత చేసిన ప్రసంగంలో అసలు సమస్యను గురించికాక, రష్యా వీటోనుగురించే మాట్లాడారు. ఈ ప్రసంగంలో రెండు అర్థాలు వున్నాయి. (1) కాశ్మీర్ సమస్యను అమెరికా ప్రచ్ఛన్న యుద్ధ సమస్యగా భావిస్తున్నది. (2) కాశ్మీర్ సమస్య సవ్యంగా పరిష్కారం కావడం అమెరికాకు ఇష్టంలేదు. మండలి చర్చలో అమెరికా వైఖరినే పాశ్చాత్య రాజ్యాలు బలపరచడంవల్ల వారికికూడా ఈసమస్యసజావుగా పరిష్కారం కావడంఇష్టంలేదనే చెప్పవలసివుంది.

ఎందుచేత ఈ రాజ్యాలకు ఈ సమస్య పరిష్కారం కావడం ఇష్టంలేదు? పాకిస్తాన్‌లోఇప్పుడు వున్న ప్రభుత్వం దాదాపుగా నియంతృత్వం వంటిది. ఇది నిల్చి వుండాలి అంటే, కాశ్మీర్ సమస్య అట్లా చల్లారకుండా మండుతూ వుండాలి. దేశంలో ఆప్రభుత్వం ఎట్టి అభివృద్ధినీ సాధించలేక పోతున్న కారణంచేత, దాని ఉనికికి ఇటువంటి సమస్యలు అవసరం అవుతున్నాయి. అమెరికా మొదలైన రాజ్యాలు కూడా పాకిస్తాన్‌లో ఈరకమైన తాబేదారీ ప్రభుత్వాన్నే వాంఛిస్తున్నాయి గనుక కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకుండా ఈ రాజ్యాలు అడ్డుపడుతున్నాయి.

ఇందులో ఇంకో విషయం కూడా వుంది. ఇప్పుడు పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్ ప్రాంతంలో అమెరికా విమానాశ్రయాలు నిర్మించుకున్నట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు. అందువల్ల కాశ్మీర్ సమస్య సవ్యంగా పరిష్కారం అయితే -అంటే కాశ్మీర్‌లో పాక్ దురాక్రమణ రద్దయితే- ఈ విమానాశ్రయాల గతి ఏమి అవుతుందో అని అనుమానం. అందుచేత కూడా అమెరికా, అమెరికాను బలపరిచే ఇతర రాజ్యాలు ఈ సమస్య పరిష్కారం కాకుండా చేస్తున్నాయి.

అమెరికా మొదలైన దేశాలు భారతదేశం అభివృద్ధిని తాము ఆకాంక్షిస్తున్నట్లు కబుర్లు చెబుతున్నానిజానికి వారికి ఆ విధంగా భారతదేశం అభివృద్ధి చెందడం ఇష్టం లేదని భద్రతామండలిలో వారు ప్రదర్శిస్తున్న వైఖరివల్ల తెలిసి పోతున్నది. భారతదేశం ఆర్థికంగా బలపడితే ప్రపంచంలో తటస్థ రాజ్యాల బలం, ఆఫ్రికా ఆసియా రాజ్యాలబలం అధికం అయిపోతుంది. ఇప్పుడు కాశ్మీర్ సమస్య అంటూ ఒకటి వుండి దానిమూలంగా పాకిస్తాన్‌వలన దండయాత్ర భయం ఏర్పడుతూ వున్నందువల్ల భారతదేశం రక్షణ ఖర్చుల క్రింద డబ్బును అధికంగా వ్యయం చేయవలసి వస్తున్నది. అంతమేరకు ఇతర ఆర్థిక అభివృద్ధికార్యక్రమాలకు దెబ్బతగులుతున్నది. కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ దురాక్రమణను అమెరికావంటి రాజ్యాలు బలపరుస్తున్నాయంటే, అందుకు ఇదికూడా ఒక అర్థం కావచ్చు.

కాశ్మీర్ సమస్య విషయంలో అమెరికా మొదలైన రాజ్యాలకు ఈ రకమైన స్వార్థచింతే లేకపోతే, ఈ రాజ్యాలు పాకిస్తాన్‌ను ఎప్పుడో మందలించి వుండేవి; ఎప్పుడో ఆదేశం మండలి తీర్మానాలను పాటించి వుండేది. ఎప్పుడో అక్కడ 'జనవాక్యాన్ని' భారతదేశం నిర్వహించి వుండేది. కాని అమెరికా మొదలైన పెద్దరాజ్యాలు కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణను బలపరుస్తున్నందువల్ల, దురాక్రమణ దారుణ్ణి, దురాక్రమణకు గురియైన వాణ్ణి ఒకే స్థాయిలోపెట్టి ఈ సమస్యను పరిష్కారం చేద్దామని ప్రయత్నించడంవల్ల మండలి ఆదిలో భారతదేశం ఫిర్యాదు చేసిన సందర్భంలో చేసిన ప్రతిపాదనలు ఆ అనంతర పరిస్థితుల వల్ల కాలదోషం పట్టిపోగా ఈ రాజ్యాలు ఇప్పుడు ఆ విషయాన్ని గుర్తించికూడా గుర్తించనట్లు వ్యవహరిస్తున్నందువల్ల ఈ రాజ్యాలు ఇంకా పాక్ దురాక్రమణను బలపరుస్తున్నాయని అదురాక్రమణ ఆధారంగా తమ స్వార్థాన్ని సాధించుకోవడమే గాక భారతదేశం అభివృద్ధిని దెబ్బ తీయడానికి ప్రయత్నిస్తున్నాయని వేరుగా చెప్పనవసరం లేదు.

